W W W.EPAPER.MAHADAILY.COM

మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

17-8-2025



## స్మార్ట్ కిడ్జ్‌లో సందడిగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

**శోభాయమానంగా అలంకరించిన బృందావనం**

స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో శనివారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఆనంద ఉత్సవాలతో నిర్వహించారు. పాఠశాలలో శోభాయమానంగా బృందావనం సెట్టింగ్‌ను తీర్చిదిద్దారు. ఈ బృందావనంలో చిన్ని కృష్ణుడు చేష్టలు, రాధాగోపికల నృత్యాలు, పాలకడవలతో గోపికల అల్లరి తదితర సన్నివే శాలు అందరిని అలరించాయి. పాఠశాల విద్యార్థులు కృష్ణుడి వేషధారణలతో మురిసిపోయారు.

06



# సీఎం వస్తున్నారు

## 21న జిల్లాకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

- చంద్రుగొండ మండలం బెండాలపాడుకు అధినేత
- ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమం
- సీఎంను నియోజకవర్గానికి ఆహ్వానించిన ఎమ్మెల్యే ఆదినారాయణ

భద్రాద్రి కొత్తగూడెం, మహా

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భద్రాద్రి జిల్లాలో మరోసారి అడుగుపెడుతున్నారు. శ్రీరామనవమి వేడుకలకు వచ్చి సన్నబియ్యం కార్యక్రమం లబ్దిదారుని ఇంట్లో భోజనం చేసిన సీఎం రేవంత్ రెడ్డి.. ఇపుడు మరో పథకం లబ్దిదారుని ఇంట్లో సంతోషం కూడా ఈ జిల్లాలోనే తెలుసుకోనున్నారు. ఈ జిల్లాలో ప్రారంభిస్తే పథకం సూపర్ హిట్టే అన్న సెంటిమెంట్ సీఎం రేవంత్‌కు బలపడింది. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే ఆదినారాయణ కూడా సీఎంను జిల్లాకు ఆహ్వానించారు.

07



03

## ప్రజలకు వరంలా సీఎంఆర్ఎఫ్ చెక్కులు

**మంత్రి పొంగులేటి చొరవతో..**

పేదల కష్టాలు తీర్చడమే ప్రజా ప్రతినిధి నిజమైన ధర్మమనే విషయాన్ని నమ్మే తెలంగాణ రెవెన్యూ గృహనిర్మాణం సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆ స్ఫూర్తిని మరోసారి ఆచరణలో చూపించారని కూసుమంచి క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు.



06

## రెడ్ అలర్ట్‌లో భద్రాద్రి కొత్తగూడెం

**జిల్లా కలెక్టర్ జితేష్**

వాతావరణ శాఖ తెలిపినట్లుగా, శనివారం సాయంత్రం మరియు రాత్రి సమయంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, ప్రస్తుతానికి పెద్ద వర్షపాతం లేనప్పటికీ, రాత్రికి వర్షాల తీవ్రత పెరిగే అవకాశముందని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు.



## డెంగ్యూతో యువతి మృతి

- స్వాతి అకాల మరణం గ్రామంలో విషాదం
- పది రోజులు వ్యవధిలో ఇద్దరు మృతి

ఖమ్మం జిల్లా, కొణిజర్ల మండలం, తనికెళ్ళ గ్రామానికి చెందిన కుమారి తద్దే స్వాతి (18) డెంగ్యూ జ్వరంతో మృతి చెందింది. స్వాతి, కవిడే చంద్రయ్య -నాగమణి దంపతుల కుమార్తె. గత వారం రోజులుగా తీవ్ర జ్వరంతో బాధపడుతూ మొదట ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందింది. పరిస్థితి విషమించడంతో హైదరాబాద్ మలక్‌పేట్ యశోద ఆసుపత్రికి తరలించారు.

07



06

## మున్నేరు-ఆకేరు ఉధృతి

- అప్రమత్తమైన అధికార యంత్రాంగం
- పొంగిపొర్లుతున్న పాలేరు, వైరా, లంకసాగర్ జలాశయాలు
- ప్రమాదకర స్థితిలో 326 చెరువులు
- పరివాహక గ్రామాలలో ఆందోళన
- ఇరిగేషన్ శాఖ వరద నియంత్రణ చర్యలు
- లోతట్టు ప్రాంత ప్రజలకు అధికారులు హెచ్చరిక



# పొంగిపొర్లుతున్న వాగులు

## నీట మునిగిన పంట పొలాలు.. పలు గ్రామాల మధ్య నిలిచిన రవాణా

## ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టిన అధికారులు

**జూలూరుపాడు, ఆగస్టు 16, (మహా):** మండల వ్యాప్తంగా శుక్రవారం రాత్రి కురిసిన భారీ వర్షాలకు మండలంలోని వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. వాగుల పరివాహక ప్రాంతాలలో పంట పొలాలు నీట మునిగి, వరద ఉధృతికి పంటలు దెబ్బ తినడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. మండలంలోని తుమ్మల వాగులో లెవెల్ బిడ్జిల పై నుండి ఉధృతంగా ప్రవహిస్తుండడంతో అవతలి శివారు గ్రామాలైన బేతాలపాడు, చీపురుగూడెం, రాచబండ్ల కోయగూడెం, గుండ్లరేవు తదితర గ్రామాల మధ్య రవాణా నిలిచిపోయి, ఆయా గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అదే విధంగా అనంతారం, కాకర్ల, అన్నారప్పాడు, గుండ్లరేవు మధ్య కూడా ఇదే పరిస్థితి నెలకొంది. అప్రమత్తమైన స్థానిక ఎస్సై బి రవి తన సిబ్బందితో కలిసి వరద ఉధృతిని పరిశీలించి, సంబంధిత మండల శాఖ అధికారుల సమన్వయంతో ప్రమాదంగా ప్రవహిస్తున్న వాగులను ప్రజలు దాటకుండా గ్రామ పంచాయతీల సిబ్బందితో కలిసి ముందస్తు ప్రమాద నివారణ చర్యలు చేపట్టారు.











# చినుకు పడితే ఇండ్లలోకి చేరుతున్న వర్షపు నీరు

**జూలూరుపాడు, ఆగస్టు 16, (మహా):** చిన్నపాటి వర్షం పడిన ఇండ్లలోకి నీరు చేరి నానా అవస్థలు పడుతున్న పరిస్థితి మండల పరిధి పడమట నర్సాపురంలో నెలకొంది. అలాంటి పరిస్థితిలో శుక్రవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి గ్రామంలోని ప్రధాన రహదారికి ఇరువైపులా ఉన్న జనవాసాలలోకి వరద చేరడంతో వారు దిక్కుతోచని స్థితిలో పడ్డారు. ఈ వరద వలన మనుషులతో పాటు మూగజీవాలు సైతం కష్టాలు పడవలసి వచ్చింది. ఇదంతా గ్రామంలో రెండేళ్ల క్రితం కాలనీ నుండి బేతాళపాడు రోడ్డు వరకు రోడ్డు మరమ్మత్తుల పేరుతో భారీగా ఎత్తు లేపడం వలన ఆ ప్రాంతంలో రోడ్డుకు ఇరువైపులా ఉన్న జనవాసాలన్నీ లోతట్టు ప్రాంతంగా మారి నేడు ఈ పరిస్థితిని వారు ఎదుర్కొంటున్నట్టు తెలిపారు. ఈ సమస్య తలెత్తినప్పుడల్లా తాత్కాలిక మరమత్తులు చేసి అధికారులు చేతులు దులుపుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో ప్రధాన రహదారికి ఇరువైపులా డ్రైనేజీ నిర్మాణం చేపట్టి ఈ సమస్యకు శాశ్విత పరిష్కారం చూపాలని ప్రజా ప్రతినిధులను, ప్రభుత్వ అధికారులను గ్రామస్తులు కోరారు.



# ఎమ్మెల్యే పర్యటనను అడ్డుకోని తీరుతాం

**జూలూరుపాడు, ఆగస్టు 16, (మహా):** వైరా ఎమ్మెల్యే మండలంలో ఆదివారం జరిపే పర్యటనను అడ్డుకొని తీరుతామని సిపిఎం మండల పార్టీ ప్రకటించింది. ఆదివారం వైరా ఎమ్మెల్యే మండలానికి చెందిన ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇంటి మంజూరి పత్రాలు పంపిణీ చేయనున్న సందర్భంలో ఈ ప్రకటన చేయడం చర్చనీయాంశంగా మారింది. శనివారం మండల కేంద్రంలో గార్లపాటి వెంకటి అధ్యక్షతన జరిగిన సిపిఎం మండల పార్టీ సమావేశంలో ఈ ప్రకటన చేశారు. సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు కొండపల్లి శ్రీధర్ మాట్లాడుతూ.. మండలంలో లబ్ధిదారులను ప్రభుత్వం విస్మరించిందని, అర్హులను పక్కనపెట్టి అనార్హులను ఎంపిక చేశారని ఆయన అన్నారు. ఈ పథకం గురించి రాష్ట్ర ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటూ, అటహాసంగా ప్రారంభం చేసి, ఇంటి స్థలం ఉన్న వారికి ఇల్లు ఇవ్వకుండా, పట్టా భూములు, ట్రాక్టర్ యజమానులను ఎంపిక చేశారని విమర్శించారు. గ్రామాల్లో ఇతర పార్టీలో నుంచి కాంగ్రెస్ పార్టీలోకి వస్తేనే ఇల్లు ఇస్తామని ప్రచారం చేస్తున్నారని తెలిపారు. లబ్ధిదారుల ఎంపికను నిష్పక్షపాతంగా అధికారుల చే చేపించి దానిని ఎమ్మెల్యే ఫైనల్ చేయడం వలన అర్హులకు న్యాయం జరుగుతుందని అన్నారు. లేని పక్షంలో రేపు జరిగే ఎమ్మెల్యే పర్యటన ను అడ్డుకొని తీరుతామని ఆయన అన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి యాసా నరేష్, మండల కమిటీ సభ్యులు పద్దం సుగుణ, మాలోతి రాములు, ధారావత్ రమేష్, బానోత్ మధు, రాచబంటి కోటేశ్వరరావు, రెడ్డి బోయన గోవిందు, బోడ అభిమిత్ర, తాటి పద్మ తదితరులు పాల్గొన్నారు.




# మున్నేరు, పాలేరు రిజర్వయర్ ప్రాంతాలను సందర్శించిన అడిషనల్ డీసీపీ

**కూసుమంచి, మహా:** ఎగువ ప్రాంతంలో అధిక వర్షాల మూలంగా ఖమ్మం మున్నేరులో వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తున్న నేపథ్యంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు ఖమ్మం రూరల్ మండలం నాయుడుపేట మున్నేరు, పాలేరు రిజర్వయర్ ప్రాంతాలను అడిషనల్ డీసీపీ లా %ండ% అర్డర్ ప్రసాద్ రావు సందర్శించి, పోలీస్ అధికారులను, స్థానిక ప్రజలను అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నీట మునిగిన రోడ్లు,వాగులు దాటే ప్రయత్నం చేయవద్దని, చేపాల వేటాకు వెళ్లవద్దని, పశువుల కాపర్లు చెరువులు,వాగులు దాటవద్దని, యువకులు సెల్ఫీల కోసం నీటి ప్రవాహం వద్దకు వెళ్లవద్దనిసూచించారు. అత్యవసర సమయాల్లో డయల్ 100కు, స్థానిక పోలీసులకు, పోలీస్ కంట్రోల్ సెల్ నెంబర్ 8712659111 సమాచారం ఆందిచాలని సూచించారు. వాగుల వద్ద పోలీస్ పెట్రోలింగ్ పెంచి ప్రమాద హెచ్చరికలను తెలియ జేసేలా పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. చెరువులు,వరద నీటి ఉధృతిని దృష్టిలో ఉంచుకొని వంతెనలు, చప్టలపై బారికేడ్లు ఏర్పాటు చేసి ప్రమాదాల భారీన పడకుండా వాహనాల రాకపోకలను నిషేధించాలని పోలీస్ అధికారులకు సూచించామని తెలిపారు.



మహా పత్రిక





# వరంలా సీఎంఆర్ఎఫ్ చెక్కులు

## మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చొరవతో లబ్ధిదారుల ముఖాల్లో సంతోష కిరణాలు

**కూసుమంచి, మహా:** పేదల కష్టాలు తీర్చడమే ప్రజా ప్రతినిధి నిజమైన ధర్మమనే విషయాన్ని నమ్మే తెలంగాణ రెవెన్యూ గృహనిర్మాణం సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆ స్ఫూర్తిని మరోసారి ఆచరణలో చూపించారని కూసుమంచి క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. కూసుమంచి లోని పాలేరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం శనివారం క్యాంపు కార్యాలయం ఇంచార్జి బీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి చేతులు మీదుగా కూసుమంచి మండల పరిధిలోని 90 మంది సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు సుమారుగా రూ. 30, 29,000 విలువచేసే చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. సీఎంఆర్ఎఫ్ సహాయం అందుకున్న లబ్ధిదారుల కళ్లల్లో ఆనందభాష్పాలు కమ్ముకున్నాయి. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న తమకు ప్రభుత్వం అండగా నిలిచిందని భావోద్వేగంతో తెలిపారు. ఈ కార్యక్రమంలో క్యాంపు కార్యాలయం ఇంచార్జి బీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, సీడీసీ చైర్మన్ యర్రబోలు సూర్యనారాయణ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల నాయకులు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## వైభవంగా కృష్ణాష్టమి వేడుకలు

**జూలూరుపాడు, ఆగస్టు 16, (మహా):** శ్రీకృష్ణ జన్మాష్టమి మహా పర్వదినం సందర్భంగా మండల పరిధిలోని కాకర్ల గ్రామం సమీపంలో ఉన్న పాలగుట్టపై వెలసియున్న రుక్మిణి సహిత సంతాన వేణుగోపాల స్వామి ఆలయంలో ఆలయ చైర్మన్ డిల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు శనివారం వైభవంగా జరిగాయి. ఏకువ జామునే స్వామివార్లకు అభిషేక కార్యక్రమాలతోపాటు, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో గ్రామ ప్రజలతోపాటు, పరిసర ప్రాంత భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. సుందర, పచ్చని, ఆహ్లాదకరమైన పాలగుట్ట ప్రాంతం భక్తుల శ్రీకృష్ణ నామస్మరణతో మార్మోగిపోయింది. అనంతరం భక్తులకు ఆలయ కమిటీ తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. అదే విధంగా చిన్నారులు ఉట్టి కొట్టే కార్యక్రమం ఆనందోత్సవాల మధ్య చూపరులను కనువిందు చేసింది.



## ఎరువుల దుకాణాలు తనిఖీ

**ముదిగొండ ఆగస్టు 16 మహా:** మండలంలోని కమలాపురం, మాదాపురం, ముదిగొండ, పెద్ద మండవ గ్రామాలలో జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య శనివారం పర్యటించారు. ఈసం దర్భంగా ఆయా గ్రామాల్లో ఉన్న ఎరువుల దుకాణాలను సందర్శించి తనిఖీ చేసి పలు రికార్డులను పరిశీలించారు. ఫెర్టిలైజర్స్, పురుగుమందులు ఎమ్మార్పీ రేట్లకు మించి విక్రయించరాదని ఎరువుల దుకాణదారులకు సూచించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎరువులను బ్లాక్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. నానో యూరియా వాడటం వల్ల పంటలు అధిక దిగుబడులు వస్తాయని రైతులకు ఆయన అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో ఏఓ ఎస్ సరిత తదితరులు పాల్గొన్నారు.






## ఉధృతంగా బుగ్గ వాగు

### డబల్ బెడ్ రూమ్ ఇళ్లను పరిశీలించిన డిపిఓ

**కారేపల్లి, మహా:** పేరుపల్లి మాదారం రహదారి మార్గంలో పేరుపల్లి బుగ్గ వాగు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో డిపిఓ ఆశాలత డిఎల్పిఓ రాంబాబు ఎంపీడీవో రవీంద్ర ప్రసాద్ కారేపల్లి ఎస్సై గోపి శనివారం పరిశీలించారు. బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడి రాత్రి సమయంలో వరద పెరిగే అవకాశాలు ఉన్నాయని వివరించారు ట్రాక్టర్ ద్వారా. డబుల్ బెడ్రూంలో నివసిస్తున్న 20 కుటుంబాలను పేరుపల్లి హై స్కూల్ కు తరలించి పునరావాసం కల్పించారు. ఈ సందర్భంగా డిపిఓ మాట్లాడుతూ వాగుల ఉద్ధృతి ఉన్న ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వరదలు . వచ్చే ప్రాంతాలను గుర్తించి సంబంధిత బాధితులు ఎవరైనా ఉంటే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఎంపీడీఓకి పంచాయితీ కార్యదర్శులను ఆదేశించాలని. గత వారం రోజులుగాఉధృతంగా కురిసిన వర్షాలకు మండల వ్యాప్తంగా చెరువులు కుండలు నిండిపోయాయి. వర్షాల ప్రభావంతో మండలంలో అనేక ప్రాంతాల్లో రైతులు సాగు మెట్ట పంటలకు భారీగా నష్టం వాటిల్లింది.



## బోల్లోజు అయోధ్య చిత్రపటానికి నివాళి అర్పించిన సిపిఐ నాయకులు

**టేకులపల్లి - మహా :** నిస్వార్థ సేవకుడు బోల్లోజు అయోధ్య చారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించిన టేకులపల్లి మండల పార్టీ కార్యవర్గం... సిపిఐ జిల్లా నాయకులు గుగులోతు. రామ్ చందర్. టేకులపల్లి మండల కేంద్రంలోని సిపిఐ ఆఫీస్ లో మండల కార్యవర్గ సమావేశం ఎజ్జు భాస్కర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా నాయకులు గూగులోతు రామ్ చందర్ మాట్లాడుతూ కామ్రేడ్ ఆయోధ్య గారికి సిపిఐ టేకులపల్లి మండల పార్టీ ఘన నివాళి ప్రగాఢ సంతాపం. రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఆదివారం రోజు మణుగూరు కిన్నెర కల్యాణ మండపంలో ఉదయం 9 గంటలకు సంతాప సభ ప్రారంభం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి అయిత శ్రీరాములు భాస్కర్ గుగులోతు శ్రీను బానోతు వీరన్న తేజావత్ మధు ఇస్లావత్ రవీందర్ సతీష్ గుగులోతు సోనీ పాల్గొన్నారు




## నానో యూరియా వాడకం వలనతో ప్రయోజనాలు

**నేలకొండపల్లి, ఆగస్టు 16 మహా:** నానో యూరియా వలన రైతులకు అనేక ప్రయోజనాలు ఉన్నాయని కూసుమంచి వ్యవసాయ సహాయ సంచాలకులు యం.సతీష్ సూచించారు. మండలం లోని మంగాపురంతండా లో శనివారం రైతులతో ప్రత్యేక సమావేశం ను నిర్వహించారు. ఈ సందర్భంగాలి ఆయన మాట్లాడారు.. నానో యూరియా పై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. నానో యూరియా వలన రైతులు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. భూమి ని కాపాడుకోవచ్చునని అన్నారు. నానో పద్ధతి ద్వారా పిచికారి చేస్తే అనేక ప్రయోజనాలు ఉన్నట్లు తెలిపారు. రైతులు సుస్థిర వ్యవసాయం వైపు ముందుకు సాగేందుకు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయాధికారి యం.రాధ, ఏఈవో అవినాష్. రైతులు తదితరులు పాల్గొన్నారు



మహా పత్రిక
ANN తెలుగు

# మున్నేరు వరదతో అప్రమత్తంగా ఉండాలి

**ఖమ్మం,మహా:** ఎగువ ప్రాంతాల నుండి వచ్చే వరదతో మున్నేరు వరద ప్రవాహం పెరుగుతున్న నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. ఎప్పటికప్పుడు లోతట్టు ప్రాంతాల ప్రజలందరూ జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ సూచించారు. మున్నేర నది పరివాహక ప్రాంతాల ముందస్తు జాగ్రత్తల కోసం శనివారం ఖమ్మం నగరంలోని కాల్వొడ్డు, మున్నేరు ఘాట్, గణేష్ నిమజ్జన ఘాట్, మంచికంటినగర్, బొక్కలగడ్డ, ఖమ్మం రూరల్ మండలంలోని జలగంనగర్, కేబీఆర్ నగర్, గ్రీన్ కాకతీయనగర్ తదితర ప్రాంతాలలో మున్సిపల్ కమీషన్ అభిషేక్ ఆగస్త్య, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి జిల్లా కలెక్టర్ పర్యటించారు. మున్నేరు బ్రిడ్జి వద్ద వరద ప్రవాహాన్ని, నీటి క్రమమట్టం లెవల్ లను కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మున్నేరు పరిసర ప్రాంతాలు బొక్కలగడ్డ, మంచికంటి నగర్ ఇంటింటికి తిరుగుతూ స్థానిక ప్రజలతో కలెక్టర్ ముచ్చటిస్తూ ఎగువ జిల్లాల నుండి మున్నేరు వరద పెరుగుతున్నందున అందరూ జాగ్రత్తగా ఉండాలని, అధికారులకు సహకరించాలని, వరద ఎప్పటికప్పుడు గమనించుకోవాలని సూచించారు. మున్నేరు వరద ముంపు ప్రాంతాల్లో నీటి మట్టం పెరుగుతున్న దృష్ట్యా అక్కడి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు, అవసరమైన



సహాయక చర్యలు చేపట్టేందుకు సంబంధిత విభాగాలు సిద్ధంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఎగువ ప్రాంతంలో వర్షాలు కురుస్తుండటంతో మున్నేరుకి వరద ముప్పు పెరుగుతుందని, ప్రస్తుతం ఖమ్మం వద్ద మున్నేరు 15 అడుగుల మేర ప్రవహిస్తోందని మరో రెండు అడుగులు పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నామని తెలిపారు. అధికార యంత్రాంగం అంతా అప్రమత్తంగా ఉన్నామని, ఎలాంటి అత్యవసర పరిస్థితులు తలెత్తిన వెంటనే స్పందించేలా ఏర్పాట్లు చేశామని అన్నారు. ప్రజలు అనవసరంగా ముంపు ప్రాంతాల్లో తిరగవద్దని కోరారు. వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జిల్లాలోని అన్ని శాఖల అధికారులతో పూర్తి సంసిద్ధతతో స్థానికంగా ఉంటూ మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. నీటిపారుదల శాఖ అధికారులు, రెవెన్యూ, పంచాయతీ, మున్సిపల్, పోలీస్ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు నీటిమట్టం అంచనా వేస్తూ జాగ్రత్తగా ఉండాలని ఆదేశించారు. రోడ్లపై నీరు నిలిచిన ప్రాంతాల్లో, లోలెవల్ బ్రిడ్జిలు, కాజ్‌వేలపై నుంచి రాకపోకలు పూర్తిగా నిషేధించాలని. పోలీసులు, రెవెన్యూ అధికారులు వాటి సమీపంలో బారికేడ్లు ఏర్పాటు చేసి పర్యవేక్షణ చేయాలన్నారు. వరద పెరిగే అవకాశం ఉన్నందున మున్నేరు నది, బ్రిడ్జిల పైకి ప్రజలు అనవసరంగా రావద్దని సూచించారు. వరద ఉన్న నేపథ్యంలో నీటి వనరులు తెగిపోకుండా చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులకు చర్యలు తీసుకోవాలని అన్నారు.

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



**నేలకొండపల్లి, ఆగస్టు 16 మహా:** మండలం లోని వివిధ గ్రామాలలో శనివారం శ్రీకృష్ణాష్టమి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. పలువురు తల్లిదండ్రులు చిన్నారులకు శ్రీ కృష్ణుడు వేషధారణతో అలంకరించారు. స్థానిక శ్రీ సంతాన వేణు గోపాలస్వామి దేవాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నేలకొండపల్లి, మంగాపురంతండా, వివిధ గ్రామాలలో ఉట్టి కొట్టే పండుగ ను ఉత్సవంగా జరిపారు.

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



**టేకులపల్లి - మహా :** శనివారం మండలంలో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా బాలబాలికలు చిన్ని కృష్ణుడు, గోపిక వేషధారణలతో చూపరులను ఆకట్టుకున్నారు.పిల్లనగ్రోవితో చిన్నారులు ఆటా పాటలు అందరినీ అలరించాయి.

## పాలనను గాలికొదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

**నేలకొండపల్లి, ఆగస్టు 16 మహా:**



స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే దమ్ము కాంగ్రెస్ కు లేదని బీజేపీ రాష్ట్ర నాయకులు దేవకీ వాసుదేవరావు అన్నారు. మండల కేంద్రంలో శనివారం మాజీ ప్రధాని ఏబీవాజ్‌పేయ్ వర్ధంతి ని నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడారు... రాష్ట్రంలో పంచాయతీ పాలకవర్గాలు గడువు ముగిసి రెండేళ్ల దాటినా... ఎన్నికలు ' నిర్వహించలేని దుస్థితిలో ఉన్నారని ఆరోపించారు. కాంగ్రెస్ వర్గ పోరు వలన పాలనను గాలికొదిలేసి... సొంత ఏజెండా ను అమలు చేస్తున్నారని అన్నారు. ఎన్నికల సమయంలో అధికారం కోసం ఆరు -గ్యారంటీలు 420 హామీలు ఇచ్చారని అన్నారు. కానీ నేడు ఆచరణలో విఫలమయ్యారని అన్నారు. స్థానిక సంస్థల కు నిధులు ఇవ్వకుండా నిర్వీరం చేస్తున్నారని మండిపడ్డారు. కనీసం బ్లీచింగ్ కు కూడ నిధులు లేని దుస్థితిలో ప్రభుత్వం ఉందని అన్నారు. రేవంత్రెడ్డి కుర్చీ ని కాపాడుకోవటానికి ఆరాటపడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు భువనాసి దుర్గారావు, రవికుమార్, మన్నె కృష్ణారావు, మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్, మల్లేబోయిన గోవిందరావు, సూరేపల్లి జ్ఞానరత్నం, బాజా రామకృష్ణ, కొండా హర్ష, పురాణం దివాకర్, శివయ్య, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన గ్రామాల్లో పర్యటించిన తాసిల్దార్

**అశ్వాపురం, మహా:** మండల పరిధిలోని గొంది గూడెం కొత్తూరు ఎలకలగూడెం వేములూరు మనుబోతుల గూడెం గిరిజన గ్రామాల్లో అశ్వాపురం తాసిల్దార్ ఏ మణిధర్ శనివారం విస్తృతంగా పర్యటించారు. పర్యటనలో భాగంగా గొందుగూడెం కొత్తూరు ఎలకలగూడెం గ్రామాల మధ్యలో తుఫాన్ ప్రభావం మూలంగా పొంగి ప్రవహిస్తున్న ఇసుక వాగును వరద ఉధృతిని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తుఫాన్ ప్రభావం మూలంగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా వాగులు వంకలు పొంగి ప్రవహిస్తున్నాయని గిరిజన గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. పొంగి ప్రవహించే వాగులను దాటే ప్రయత్నం ఎవరూ చేయవద్దని విజ్ఞప్తి చేశారు. వాతావరణ శాఖ తెలిపిన సమాచారం ప్రకారం శనివారం రాత్రి వర్షం తీవ్రత పెరిగే అవకాశం ఉందన్నారు. దీంతో ఇసుక వాగు మరింత ఉధృతంగా ప్రవహించే అవకాశం ఉందన్నారు. వాతావరణ శాఖ అంచనా ప్రకారం తుఫాన్ విషయంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రెడ్ అలెర్ట్ లో ఉన్న దృష్ట్యా వాగులు వంకల పరివాహక ప్రాంతాల ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలు తగు జాగ్రత్తలు పాటిస్తూ సురక్షితంగా ఉండాలని ఆయన కోరారు.



## వినాయక ఉత్సవ కమిటీలకు సూచనలు




**టేకులపల్లి - మహా :** గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేసి పలు సూచనలు చేసిన టేకులపల్లి సిఐ బత్తుల సత్యనారాయణ ఎస్సై రాజేందర్ గణేష్ విగ్రహ ఏర్పాటు తప్పనిసరిగా అన్ని శాఖల అనుమతులు తీసుకోవాలని విగ్రహమును ఏర్పాట్లు చేసినప్పుడు విద్యుత్ విద్యుత్ శాఖ అనుమతులు తీసుకొని విద్యుత్ ప్రమాదాలకు జరగకుండా బాధ్యతగా నిర్వహించి ప్రశాంత వాతావరణంలో నవరాత్రులు జరుపుకొని ఈ కార్యక్రమాలలో గణేష్ కమిటీ సభ్యులు తగు జాగ్రత్తలు తీసుకొని పండగను ఉత్సాహపరిచంగా జరుపుకోవాలని సూచనలు చేశారు.

## మున్నేరు, పాలేరు రిజర్వయర్ ప్రాంతాలను సందర్శించిన అడిషనల్ డీసీపీ

**ఖమ్మం, మహా:** ఎగువ ప్రాంతంలో అధిక వర్షాల మూలంగా ఖమ్మం మున్నేరులో వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తున్న నేపథ్యంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు ఖమ్మం రూరల్ మండలం నాయుడుపేట మున్నేరు, పాలేరు రిజర్వయర్ ప్రాంతాలను అడిషనల్ డీసీపీ లా & ఆర్డర్ ప్రసాద్ రావు సందర్శించి, పోలీస్ అధికారులను, స్థానిక ప్రజలను అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నీట మునిగిన రోడ్లు,వాగులు దాటే ప్రయత్నం చేయవద్దని, చేపల వేటకు వెళ్లవద్దని, పశువుల కాపర్లు చెరువులు,వాగులు దాటవద్దని, యువకులు సెల్ఫీల కోసం నీటి ప్రవాహం వద్దకు వెళ్లవద్దనిసూచించారు. అత్యవసర సమయాల్లో డయల్ 100కు, స్థానిక పోలీసులకు, పోలీస్ కంట్రోల్ సెల్ నెంబర్ 8712659111 సమాచారం అందించాలని సూచించారు.

## వైరాలో కుండపోత వర్షం

**వైరా మహా:** ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గంలో గత నాలుగు రోజులుగా కురుస్తున్న కుండపోత వర్షాలు ప్రజల జీవన విధానాన్ని తీవ్రంగా దెబ్బతీశాయి. నిరంతర వర్షపాతం కారణంగా వాగులు, వంకలు పొంగిపొర్లి రాకపోకలకు పెద్ద ఆటంకం ఏర్పడింది. వైరా రిజర్వాయర్‌లో నీటిమట్టం 18.4 మీటర్ల వద్ద ఉండగా, వరుసగా కురుస్తున్న వర్షాల కారణంగా అది 20.01 మీటర్లకు చేరింది. ఫలితంగా రెండు అలుగుల గుండా పెద్దఎత్తున నీటి ప్రవాహం జరుగుతూ లక్ష్మీపురం, ముసలమడుగు గ్రామాల వద్ద ఏరు ఉధృతంగా పారుతోంది. ఇక పల్లిపాడు - ఏనుకూరు మధ్య ప్రవహించే పగిడేరు వాగు ఉధృతంగా పారిపోవడంతో 20 గ్రామాలకు రాకపోకలు పూర్తిగా ఆగిపోయాయి. స్థానాల లక్ష్మీపురంలోనూ పరిస్థితి ఇదే. అక్కడి నుంచి సిరిపురంకు వెళ్లే రవాణా వ్యవస్థ నిలిచిపోయింది. దీంతో అధికారులు అప్రమత్తమై, లక్ష్మీపురం %-% సిరిపురం మధ్య వాహనాలు, ప్రజలు రాకుండా అడ్డుకుంటున్నారు. అలాగే పల్లిపాడు ఏనుకూరు మధ్య రవాణా వ్యవస్థను కూడా తాత్కాలికంగా నిలిపివేశారు. ప్రస్తుతం వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్న తరుణంలో లోతట్టు గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులు పరిస్థితిని పర్యవేక్షిస్తూ, ఎవరూ రిస్క్ చేసి వాగులు దాటవద్దని హెచ్చరికలు జారీ చేస్తున్నారు.



# మున్నేరు పరివాహక ప్రాంతాలకు అలర్ట్

## రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**ఖమ్మం, మహా:** జిల్లాలో మున్నేరు పరివాహక ప్రాంతాలకు వరద ముప్పు పొంచి ఉందని అధికారులు హెచ్చరించారు. శనివారం జరిగిన సమీక్షా సమావేశంలో రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జిల్లా ఉన్నతాధికారులకు అప్రమత్త చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం ఖమ్మం వద్ద మున్నేరు 14.50 అడుగుల ఎత్తులో ప్రవహిస్తోందని, ఇది ఇంకా పెరుగుతున్నదని మంత్రి తెలిపారు. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా వరద ఉధృతి మరింత పెరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. పరిస్థితులు ఇదే విధంగా కొనసాగితే ఈ రాత్రికే 16 అడుగుల వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసే అవకాశం ఉన్నదని అధికారులు తెలిపారు. మంత్రి తుమ్మల మాట్లాడుతూ – “జిల్లా ప్రజల భద్రత మా మొదటి ప్రాధాన్యం. ఎలాంటి ప్రమాదం సంభవించే ముందే చర్యలు ప్రారంభించాలి. ముంపు ముప్పు ఉన్న ప్రాంతాలను గుర్తించి, ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలి. పునరావాస కేంద్రాల్లో తగిన సదుపాయాలు కల్పించాలి” అని ఆదేశించారు. ఇప్పటికే జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అధికార యంత్రాంగం మున్సిపల్, రెవెన్యూ, పోలీసు, విద్యుత్ శాఖలతో కలిసి ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టింది. పరివాహక ప్రాంతాల్లోని 12 డివిజన్లలో అధికారులు తిరుగుతూ, ప్రజలకు ఎప్పటికప్పుడు వరద సమాచారం అందజేస్తున్నారు. శాటిలైట్ ఆధారంగా ముంపు ముప్పు ఉన్న ప్రాంతాలను గుర్తించి సహాయక చర్యలు ప్రారంభించారని అధికారులు వెల్లడించారు. అవసరమైతే రాత్రి వరకే మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేయడానికి సిద్ధంగా ఉన్నామని అధికారులు తెలిపారు.



## పునరావాస కేంద్ర్రాన్ని సందర్శించిన వైరా ఏసీపీ రహేమాన్



**వైరా,మహా:** వైరా ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని వైరా ఏసీపీ రహేమాన్ సందర్శించి, బాధితులతో మాట్లాడారు. వరద ఉధృతికి వైరా చెరువు సమీపంలోని రాజీవనగర్ కాలనీలో వరద నీరు చేరడంతో వైరా ఏసీపీ సందర్శించి, రెవెన్యూ, మున్సిపల్ అధికారుల సహాయంతో ముంపు బాధిత కుటుంబాలను వైరా ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రానికి సురక్షితంగా తరలించారు.

## మున్నేరు ప్రాంతంలో పోలీస్ కమిషనర్ పర్యటన



**ఖమ్మం, మహా:** మున్నేరులో వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తున్న నేపథ్యంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ కాల్వ వోడ్డు మున్నేరు ప్రాంతాలలో పర్యటిచారు. పోలీస్, రెవిన్యూ, మున్సిపల్, తదితర శాఖల అధికారులు సమన్వయంతో ముంపు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని అదేశించారు. అవసరమైతే పునరావాస కేంద్రాలకు తరలించాలని సూచించారు. ఎగువ ప్రాంతంలో అధిక వర్షాల మూలంగా వరద ఉధృతి మరింత పెరిగే అవకాశం ఉన్న దృశ్య పరిసర ప్రాంతాలలో ప్రజలు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. యువకులు సెల్ఫీల కోసం నీటి ప్రవాహం వద్దకు వెళ్లవద్దని సూచించారు. అత్యవసర సమయాల్లో డయల్ 100కు, స్థానిక పోలీసులకు, పోలీస్ కంట్రోల్ సెల్ నెంబర్ 8712659111, కలెక్టర్ ఆఫీస్ టోల్ ఫ్రీ నెంబర్ 1077, సెల్ నెంబరు 9063211298 సమాచారం అందిచాలని సూచించారు.

## ఖమ్మం బిజెపి కార్యాలయంలో వాజపేయి 6వ వర్ధంతి



**ఖమ్మం, మహా:** మాజీ ప్రధాని, దేశ రాజకీయాలలో కవిసహృదయ నేతగా గుర్తింపు పొందిన అటల్ బిహారీ వాజపేయి 6వ వర్ధంతి సందర్భంగా శనివారం ఖమ్మం జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఘనంగా నివాళులు అర్పించారు. జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు వాజపేయి చిత్రపటానికి పూలమాలలు సమర్పించి ఆయన సేవలను స్మరించారు. ఈ సందర్భంగా నెల్లూరి కోటేశ్వరరావు మాట్లాడుతూ, వాజపేయి భారత రాజకీయాలను సేవామార్గంలో నడిపించిన మహానేత అని కొనియాడారు. “రాజకీయాలు అధికార సాధనం కాదు, సేవా సాధనమే కావాలి” అని ఆయన చెప్పిన మాటలు ప్రతి ఒక్కరికి మార్గదర్శకంగా నిలిచాయని గుర్తుచేశారు. దేశ సమగ్ర అభివృద్ధికి దారితీసిన పొఖ్రాన్ అణు పరీక్షలు, గోల్డెన్ క్వాడ్రిలేటరల్ రహదారి ప్రాజెక్టులు వాజపేయి దూరదృష్టికి నిదర్శనమని తెలిపారు. వాజపేయి వ్యక్తిత్వం, వాక్చాతుర్యం, కవిత్వం, ప్రజాస్వామ్యానికి ఆయన చూపిన కట్టుబాటు ఆయనను ప్రపంచ నాయకుడిగా నిలబెట్టిందని కోటేశ్వరరావు అభిప్రాయపడ్డారు. ఆయన కలల భారత్ సాధనలో బీజేపీ కార్యకర్తలు తాము కృషి చేస్తామని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గంటేల విద్యాసాగర్, అల్లిక అంజయ్య , వేరేల్లి రాజేష్ ,మేకల నాగేందర్, ఆర్ వి ఎస్ యాదవ్, గడిల నరేష్, వాకదాని రామకృష్ణ , జ్యోతుల యుగంధర్, రుద్రగాని మాధవ్, తోడుపునూరి రవీందర్, శ్రీ రామనేని, నల్లగట్టు ప్రవీణ్ కుమార్, పాలేపు రాము,బండ్ల రీగన్, కుమిలి శీను, అప్పారావు తదితరులు పాల్గొని వాజపేయి సేవలను స్మరించారు.

## శ్రీ రామకృష్ణ విద్యాలయంలో కృష్ణాష్టమి వేడుకలు

**ఖమ్మం, మహా:** శ్రీ రామకృష్ణ విద్యాలయంలో దేవాకి వాసుదేవరావు అధ్యక్షతన కృష్ణాష్టమి వేడుకలు ఎంతో ఉత్సాహంగా , భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడ్డాయి . విద్యార్థులు ఉట్టి కొట్టడం , కోలాటం నృత్యాలు ప్రదర్శించడం ద్వారా కార్యక్రమాన్ని మరింత రంజింపజేశారు . ఆచార్యులూ కోలాటంలో భాగస్వాములై విద్యార్థులను ఉత్సాహపరిచారు . చివరగా ప్రసాద వితరణ అనంతరం కార్యక్రమం విజయవంతంగా ముగిసింది . ఈ సందర్భంగా విద్యార్థులు కృష్ణ – రాధా వేషధారణలో హాజరయ్యారు . ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు , పోషకులు , ఆచార్యులు పాల్గొన్నారు .



మహా పత్రిక
ANN తెలుగు

# మున్నేరు-ఆకేరు ఉధృతి

- అప్రమత్తమైన అధికార యంత్రాంగం
- పొంగిపొర్లుతున్న పాలేరు, వైరా, లంకసాగర్ జలాశయాలు
- ప్రమాదకర స్థితిలో 326 చెరువులు
- పరివాహక గ్రామాలలో ఆందోళన
- ఇరిగేషన్ శాఖ వరద నియంత్రణ చర్యలు
- లోతట్టు ప్రాంత ప్రజలకు అధికారులు హెచ్చరిక



**ఖమ్మం, మహా:** ఖమ్మం జిల్లాలో వరుసగా కురుస్తున్న వర్షాలు వాగులు, చెరువులు, నదులు పొంగిపొర్లేలా చేశాయి. పాలేరు, వైరా, లంకసాగర్ వంటి ప్రధాన జలాశయాలు గరిష్ట నీటి మట్టానికి చేరుకున్నాయి. మున్నేరు%-%ఆకేరు నదుల వద్ద ప్రవాహం వేగంగా పెరుగుతూ ఉండటంతో పరివాహక గ్రామాల ప్రజల్లో ఆందోళన నెలకొంది. జిల్లాలోని 1,061 చెరువుల్లో 326 చెరువులు మించి పొంగిపొర్లుతున్నాయి. నీటి ప్రవాహం పెరుగుతుండటంతో ఇరిగేషన్ శాఖ అధికారులు నిత్యం పర్యవేక్షణ చేపడుతున్నారు. ఎలాంటి అత్యవసర పరిస్థితి తలెత్తినా తక్షణమే స్పందించేందుకు సన్నద్ధంగా ఉన్నామని వారు స్పష్టం చేశారులి ఖమ్మం జిల్లాలో వర్షపాతం కారణంగా నదులు, వాగులు, చెరువులు ఉప్పొంగుతున్నాయి. ఆగస్టు 16వ తేదీ సాయంత్రం ఐదు గంటల వరకు ఇరిగేషన్ శాఖ విడుదల చేసిన నివేదిక ప్రకారం పాలేరు, వైరా, లంకసాగర్ జలాశయాల్లో నీటి మట్టం గరిష్ట స్థాయికి చేరుకుంది. పాలేరు జలాశయం 23 అడుగుల స్థాయి ఉండగా ప్రస్తుతం 23.25 అడుగులకు చేరింది. 2.606 టీఎంసీల నీటితో నిండిపోయిన ఈ జలాశయం కొద్దిగా తగ్గుముఖం పట్టినప్పటికీ, మళ్లీ ఎగువ ప్రాంతాల నుంచి నీరు వస్తే పరిస్థితి మారే అవకాశముంది. వైరా జలాశయం 19.08 అడుగులకు చేరి, 7,580 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తోంది. లంకసాగర్ 14.9 అడుగుల స్థాయిలో ఉండి ఇంకా నిండుతున్న దశలో ఉంది. నదుల పరిస్థితి మరింత ఉత్కంఠ కలిగిస్తోంది. మున్నేరు నది దోర్నకల్, తీర్థాల వద్ద 25,000 క్యూసెక్కుల ప్రవాహంతో స్థిరంగా ఉండగా, ఆకేరు నది తిప్పారెడ్డిగూడెం వద్ద 48,816 క్యూసెక్కుల నీరు ప్రవహిస్తూ స్వల్పంగా పెరుగుతున్న ధోరణి కనబరుస్తోంది. తంగంపాడు వద్ద 6,700 క్యూసెక్కుల నీరు స్థిరంగా కొనసాగుతోంది. ఖమ్మం సమీపంలోని కళ్వొద్దు వద్ద మున్నేరు%-%ఆకేరు సంగమం 64,610 క్యూసెక్కుల ప్రవాహంతో స్వల్పంగా పెరుగుతోంది. చెరువుల పరిస్థితి కూడా ఆందోళన కలిగిస్తోంది. జిల్లాలోని మొత్తం 1,061 చెరువుల్లో 326 చెరువులు మించి పొంగిపొర్లుతున్నాయి. 222 చెరువులు పూర్తిగా నిండగా, 205 చెరువులు 75 నుండి 90 శాతం వరకు నిండాయి. ఈ పరిస్థితి వర్షపాతం తీవ్రతను ప్రతిబింబిస్తోంది. ఇరిగేషన్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తి. అనంతనీయ గారు విడుదల చేసిన ప్రకటనలో, పరివాహక గ్రామాల్లో నివసించే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు జాగ్రత్తలు పాటించాలనీ, ఎలాంటి అత్యవసర పరిస్థితి వచ్చినా ప్రభుత్వ యంత్రాంగం తక్షణమే స్పందించేందుకు సిద్ధంగా ఉందని వెల్లడించారు.ప్రస్తుతం పరిస్థితి అదుపులో ఉన్నప్పటికీ, వర్షాలు కొనసాగితే నీటి ప్రవాహం మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు హెచ్చరిస్తున్నారు. కాబట్టి ప్రజలు జాగ్రత్తగా ఉండడం అత్యవసరం.

## రెడ్ అలర్ట్‌లో భద్రాద్రి కొత్తగూడెం



**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 16 (మహా):** వాతావరణ శాఖ తెలిపినట్లుగా, శనివారం సాయంత్రం మరియు రాత్రి సమయంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, ప్రస్తుతానికి పెద్ద వర్షపాతం లేనప్పటికీ, రాత్రికి వర్షాల తీవ్రత పెరిగే అవకాశముందని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. ఈ నేపథ్యంలో జిల్లా రెడ్ అలర్ట్ లో ఉందని కలెక్టర్ పేర్కొని, అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండి వెంటనే గ్రామాలు, రైతులు, స్థానిక సిబ్బంది మరియు ప్రజలకు సమాచారాన్ని చేరవేయాలని ఆదేశించారు. రైతులు ముఖ్యంగా సాయంత్రం తర్వాత వాగులు, పొలాలకు వెళ్లకూడదని హెచ్చరిస్తూ, ప్రజలు జాగ్రత్తలు పాటిస్తూ సురక్షితంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ప్రమాదాల సందర్భంలో లేదా సహాయం కావాలనిపించినప్పుడు, ఇప్పటికే ఏర్పాటు చేసిన కంట్రోల్ రూములను సంప్రదించవచ్చునని తెలిపారు.

**ప్రత్యేక కంట్రోల్ రూమ్ నంబర్లు:**
కలెక్టర్ ఆఫీస్, భద్రాద్రి కొత్తగూడెం 08744-241950,
93929 19743 (వాట్సప్), సబ్ కలెక్టర్ ఆఫీస్, భద్రాచలం
08743-232444, 93479 10737 (వాట్సప్)
ఐ టి డీ ఏ, భద్రాచలం 79952 68352 నంబర్లను సంప్రదించాలని, జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండి, ఏవైనా అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పుడు పై నంబర్లకు సమాచారం ఇవ్వగలరని జిల్లా కలెక్టర్, భద్రాద్రి కొత్తగూడెం, కోరారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**మధిర మహా:** ఈరోజు మధిర పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు వివిధ ఆసుపత్రులలో చికిత్స తీసుకొని ఆర్థిక సహాయం కోసం ముఖ్య మంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా, తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్ ప్రణాళిక శాఖ మంత్రివర్యులు గౌరవనీ యులైన మల్లు భట్టి విక్రమార్క కృషితో మంజూరైన 43,26,500రు.ల విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిర్యాల వెంకటరమణ గుప్తా లబ్ధిదారులకు పంపిణీ చేశారు.

## స్మార్ట్ కిడ్జ్‌లో సందడిగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు








**ఖమ్మం, మహా:** స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో శనివారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఆనంద ఉత్సవాలతో నిర్వహించారు. పాఠశాలలో శోభాయ మానంగా బృందావనం సెట్టింగ్ ను తీర్చిదిద్దారు. ఈ బృందావనంలో చిన్ని కృష్ణుడు చేష్టలు, రాధాగోపికల నృత్యాలు, పాలకడవలతో గోపికల అల్లరి తదితర సన్నివేశాలు అందరిని అలరించాయి. పాఠశాల విద్యార్థులు కృష్ణుడి వేషధార ణలతో మురిసిపోయారు. పాఠశాలలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఉట్టికొట్టే వేడుకలను హుషారుగా, ఉత్సాహంగా నిర్వహించారు.శ్రీకృష్ణుడి వేషధారణలో ఉన్న చిన్నారులు ఉట్టి కొట్టే సన్నివేశంలో పాల్గొన్నప్పుడు రాధా గోపికల వేషధారణలో ఉన్న చిన్నారులు శ్రీకృష్ణుడిపై రంగు నీళ్లు చల్లే సన్నివేశం మధురానుభూతిని కలిగించింది. పాఠశాలను చిన్ని కృష్ణుల పాదముద్రలతో, రంగురంగుల ముగ్గులతో అందంగా తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ శ్రీకృష్ణుడు బోధనలు తెలిపిన భగవద్గీత ద్వారా సమాజ తీరు తెన్నులను, మన జీవన విధానాన్ని మార్చుకునే పద్ధతులను తెలియజేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కాలేజీ ఫస్ట్ ర్యాంక్ సాధించిన ఇరుగు లెనినా



**మధిర మహా:** మధిర మండలం వంగవీడు గ్రామానికి చెందిన ఇరుగు కవిత పుల్లారావు (ప్రజా గొంతుక న్యూస్ రిపోర్టర్) కుమార్తె ఇరుగు లెనినా మహాత్మ జ్యోతిబా పూలే బాలికల గురుకుల కళాశాల(ముసలిమడుగు) మధిర నందు ఇంటర్మీడియట్ చదువుతూ గత సంవత్సరం నిర్వహించిన ఫస్ట్ ఇయర్ ఫలితాలలో బైపీసీ విభాగంలో కాలేజీ ఫస్ట్ ర్యాంక్ సాధించినందుకు గాను 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని కాలేజీ ప్రిన్సిపల్ చేతుల మీదుగా షీల్డ్ తీసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా మొదటి ర్యాంక్ సాధించిన లెనినాను కాలేజీ లెక్చరర్లు తన తోటి విద్యార్థినిలు( ఫ్రెండ్స్) తల్లిదండ్రులు తదితరులు అభినందించారు.

## ఖమ్మం జిల్లా ఖజానా శాఖాధికారిగా కొత్త బాధ్యతలు

**ఖమ్మం, మహా:** మహబూబాబాద్ జిల్లాతో పాటు అదనంగా ఖమ్మం జిల్లా ఖజానా శాఖాధికారిగా నియమితులైన అధికారి సత్యనారాయణ తమ కొత్త బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ని మర్యాదపూర్వకంగా కలిసి తన పదవీ స్వీకారానికి సంబంధించిన విషయాలను తెలియజేశారు. జిల్లా పరిపాలనలో ఖజానా శాఖ ముఖ్య పాత్ర పోషిస్తుందని, ఆర్థిక లావాదేవీలు పారదర్శకంగా, సమయపూర్వకంగా సాగేందుకు తగిన చర్యలు తీసుకుంటామని కొత్త ఖజానా అధికారి తెలిపారు. ప్రభుత్వ పథకాల నిధుల విడుదల, ఉద్యోగుల జీతభత్యాలు, పెన్షన్లు, అభివృద్ధి కార్యక్రమాల ఆర్థిక వినియోగం వంటి అన్ని అంశాలలో ఖజానా శాఖ సమన్వయకర్తగా వ్యవహరిస్తుందని ఆయన స్పష్టం చేశారు.

## డెంగ్యూ జ్వరంతో యువతి మృతి



**ఖమ్మం, మహా:** ఖమ్మం జిల్లా, కొణిజర్ల మండలం, తనికెళ్ళ గ్రామానికి చెందిన కుమారి తద్దే స్వాతి (18) డెంగ్యూ జ్వరంతో మృతి చెందింది. స్వాతి, కవిడే చంద్రయ్య – నాగమణి దంపతుల కుమార్తె. గత వారం రోజులుగా తీవ్ర జ్వరంతో బాధపడుతూ మొదట ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందింది. పరిస్థితి విషమించడంతో హైదరాబాద్ మలక్‌పేట్ యశోద ఆసుపత్రికి తరలించారు. అక్కడ శనివారం రాత్రి చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచింది. స్వాతి ఖమ్మంలో ఓ ప్రైవేట్ డిగ్రీ కళాశాలలో డిగ్రీ మొదటి సంవత్సరం చదువుకుంటోంది. ఈ యువతి మరణం కుటుంబ సభ్యులను, గ్రామ ప్రజలను తీవ్ర విషాదంలోకి నెట్టింది. తనికెళ్ళ గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల్లో గత నెల రోజులుగా జ్వరాలు విస్తరిస్తూ ఉన్నాయి. పదుల సంఖ్యలో గ్రామస్తులు జ్వరాలతో బాధపడుతున్నారు. ఇటీవలే కూసుపూడి గ్రామానికి చెందిన హరిత (16) కూడా ఇలాంటి జ్వరంతో మృతి చెందిన విషయం గుర్తుండే ఉంది. ఆమెకు ప్రైవేట్ వైద్యులు డెంగ్యూ సోకిందని బంధువులకు తెలిపారు. ఇక స్వాతి మరణం గ్రామంలో డెంగ్యూ వ్యాధి తీవ్రతపై ఆందోళనలు కలిగిస్తోంది. ప్రజలు వైద్య ఆరోగ్యశాఖ అధికారుల నిర్లక్ష్యం, పారిశుద్ధ్య లోపాలను ప్రశ్నిస్తున్నారు. స్థానిక ప్రజలు వైద్య–పంచాయతీ శాఖ అధికారులను తక్షణమే క్షేత్ర స్థాయిలోకి దిగి పనిచేయాలని కోరుతున్నారు. గ్రామంలో శానిటేషన్ సక్రమంగా నిర్వహించకపోవడమే వ్యాధులు వ్యాప్తికి కారణమని ఆరోపిస్తున్నారు. నిల్వ నీటి గుంటల్లో ఆయిల్ బాల్స్ వేసి దోమల పెరుగుదలను నియంత్రించాలని, బ్లీచింగ్ పౌడర్ పంచాలని విజ్ఞప్తి చేస్తున్నారు. అలాగే, ఇంటింటికీ వెళ్లి వ్యాధి నిరోధక చర్యలపై అవగాహన కల్పించాలి, ప్రతి కుటుంబానికి జాగ్రత్తలు తెలియజేయాలని ప్రజలు కోరుతున్నారు. గ్రామంలో పరిశుభ్రతను పునరుద్ధరించకపోతే మరిన్ని ప్రాణనష్టాలు సంభవించే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**కారేపల్లి, మహా:** శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మేకల తండా ఆశ్రమ పాఠశాల తో పాటు ఇతర పాఠశాలలో కుడా శ్రీకృష్ణ జన్మ అష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బాలకృష్ణుడి జన్మదిన వేడుకకు తరలివచ్చిన చిన్నారులు శ్రీకృష్ణ గొల్లభామల వేషధారణలో అలరించారు. యాదవ సంఘం ఆధ్వర్యంలో కారేపల్లి పట్టణంలోని ప్రధాన కూడలి వద్ద ఏర్పాటుచేసిన ఉట్టి కొట్టే కార్యక్రమానికి తరలివచ్చిన చిన్నారులు ఉట్టి కొట్టి వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మేకల తండా బాలికల ఆశ్రమ పాఠశాల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు టి వెంకటరమణ, డిప్యూటీ వార్డెన్ కనకదుర్గ, పాఠశాలల ఉపాధ్యాయు తదితరులు పాల్గొన్నారు.





# సీఎం వస్తున్నారు



**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 16 (మహా):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. శనివారం ఉదయం చంద్రుగొండ మండలం బెండాలంపాడు గ్రామంలో కలెక్టర్ అధ్యక్షతన జిల్లా పోలీసు అధికారి రోహిత్ రాజు, అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ తో కలసి సంబంధిత శాఖల అధికారులతో విస్తృత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించబడింది. ఈనెల 21వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చంద్రుగొండ మండలంలోని బెండాలపాడు గ్రామంలో పర్యటించి, ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమాన్ని ప్రారంభించనున్న నేపథ్యంలో ఈ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి పర్యటన విజయవంతంగా సాగేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. సభాస్థల నిర్మాణం, వేదిక రూపకల్పన, అతిథుల కూర్చునే సదుపాయాలు, పార్కింగ్ ఏర్పాట్లు, రవాణా, పారిశుధ్యం, తాగునీటి సదుపాయాలు, విద్యుత్ సరఫరా, వైద్య శిబిరం, అగ్నిమాపక సిబ్బంది, భద్రతా చర్యలు వంటి అంశాలను నిర్దేశిత సమయానికి పూర్తి చేయాలని సూచించారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా స్థానిక ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పోలీసు శాఖ ప్రత్యేక ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు ఉన్నత ప్రమాణాలతో ఉండాలని, ఎక్కడా చిన్నపాటి లోపం చోటుచేసుకోకుండా శాఖల అధికారి స్థాయి నుండి ఫీల్డ్ స్థాయి సిబ్బంది వరకు జాగ్రత్తగా వ్యవహరించాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ, విద్యుత్ సరఫరా, తాగునీటి సదుపాయాలు నిరంతరంగా ఉండేలా చూడాలని సూచించారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంలో సమగ్ర భద్రతా చర్యలు చేపడతామని, హెలిప్యాడ్ ప్రదేశంలో ముఖ్యమంత్రి కాన్వాయ్ మినహాయించి వేరే వాహనాలకు అనుమతి ఇవ్వకూడదని స్పష్టం చేశారు. ప్రతి విభాగం అధికారులు తమ తమ బాధ్యతలను సమయానికి పూర్తి చేసి, సమన్వయంతో పనిచేస్తే పర్యటనలో ఎటువంటి ఆటంకం కలగదని సూచించారు. ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయడం అందరి బాధ్యత అని పేర్కొన్నారు. బెండాలపాడు గ్రామంలో జరిగే సభాస్థలి, హెలిప్యాడ్, వాహనాల పార్కింగ్ ఏర్పాట్లను కలెక్టర్, ఎస్పీతో కలిసి పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల అధికారులు శ్రద్ధ వహించాలని కోరారు. అనంతరం కలెక్టర్, ఎస్పీ, ఎమ్మెల్యే కలిసి బెండాలపాడు, చంద్రుగొండ, దామరచర్ల, మద్దుకూరు గ్రామాలలోని సభాస్థలి, హెలిప్యాడ్, వాహనాల పార్కింగ్ ఏర్పాట్లను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## సింగరేణి సంస్థ సిఎండి ఎన్.బలరాంను కలిసిన సిఎంపిఎఫ్ రీజనల్ కమిషనర్ వంశీధర్ కుసుంభ

**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 16 (మహా):** నూతనంగా సిఎంపిఎఫ్ రీజనల్ కమిషనర్ గా నియామకమైన వంశీధర్ కుసుంభ శనివారం సింగరేణి ఛైర్మన్ ,మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరాంను సింగరేణి ప్రధాన కార్యాలయము నందు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సంధర్భంగా సింగరేణి సంస్థ లో పదవీ విరమణ పొందే ఉద్యోగులకు మరియు సంబంధించి సిఎంపిఎఫ్ మరియు పెన్షన్ క్లెయిమ్స్ ను త్వరితగతిన పూర్తి చేయాలని మరియు కాంట్రాక్టు ఉద్యోగులకు సంబంధించి సిఎంపిఎఫ్ అమలుపరచి వారి క్లెయిమ్స్ ను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ,ఎం.కనకమ్మ, జిఎం(పర్సనల్) వెల్ఫేర్ సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్, సిఎంపిఎఫ్ అసిస్టెంట్ కమిషనర్ పి.చిరంజీవి, డిజిఎం(పర్సనల్) ముకుంద సత్యనారాయణలు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ ట్రక్కును దొంగలించిన వ్యక్తి

**బోనకల్ మహా :** బోనకల్ మండలం గోవింద పురం ధరంపురి పుల్లయ్య అనే రైతు ట్రాక్టర్ ట్రక్కు చోరికి గురైంది వివరాలలోకి వెళితే ఆంధ్ర ప్రాంతం వత్సవాయి మండలం డాబా పల్లీ కి చెందిన యువకుడు సుమారు రాత్రి 1 గంట సమయం లో ట్రాక్టర్ ట్రక్కు ను తీసుకొని వెళ్తున్న సందర్భం లో స్థానికులు గోవిందపురం గ్రామానికి చెందిన గ్రామస్తులు గమనించి ఆ సమయం లో ట్రాక్టర్ దగ్గర ఉన్నది ఎవరు అని అనుమంచి రైతుకు తెలియజేయగా,రైతు గ్రామస్తులతో కలిసి ట్రాక్టర్ ను వెంబడిస్తూ పోలీస్ లకు సమాచారం అందించగా అలెర్ట్ అయిన చింతకాని ఎస్ ఐ %ంS% నాగులు మీరా తన సిబ్బంది తో కలసి వెంబడించే క్రమంలో ట్రక్కు బోల్తా పడింది స్వల్ప గాయాలతో దొంగ క్రింద పడిపోయినాడు పట్టుకొని చింతకాని పోలీస్ స్టేషన్ కి తీసుకెళ్లారు ఈ విషయం తెలుసుకున్న గ్రామస్తులు ఎస్ ఐ నీ అభినందించారు.